రంగారెడ్డి I వికారాబాద్ I మేడ్చల్

వార్త



# కోట్‌పల్లి ప్రాజెక్టుకు పోటెత్తిన పర్యాటకులు

**ధారూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిధిలోని కోట్‌పల్లి ప్రాజెక్టు ఆదివారం సెలవు రోజు కావడంతో పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు హైదరాబాద్ మహానగరం నుండి పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలిరావడంతో ప్రాజెక్టు పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వచ్చిన సందర్శకులు ప్రకృతి ఒడిలో ఆహ్లాదంగా గడిపారు. ప్రాజెక్టులో ప్రధాన ఆకర్షణగా నిలిచిన కయాకింగ్, బోటింగ్ చేసేందుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. వారాంతపు సెలవు ను ఎంజాయ్ చేసేందుకు వచ్చిన చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ ప్రాజెక్టు అందాలకు ముగ్ధులయ్యారు. చెట్ల కింద కూర్చుని వనభోజనాలు చేస్తూ సరదాగా గడిపిన పర్యాటకులు, సాయంత్రం వరకు ఇక్కడే ఉండి తిరుగుప్రయాణమయ్యారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో స్థానికంగా చిన్న తరహా వ్యాపారులకు కూడా మంచి గిరాకీ లభించింది.





సోనియా, ప్రియాంకను తలపించేలా వేషధారణతో వచ్చిన చిన్నారులను ఎత్తుకున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

## కాంగ్రెస్ ప్రచారంలో ఢిల్లీ నేతలు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** పట్టణంలోని 23, 24 వార్డు ప్రచారాలలో వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు. ఒకరు ఆరేళ్ల కూడా నిండని చిన్నారి సోనియా గాంధీ.. ఇంకొకరు నాలుగేళ్ల దాటని చిట్టి ప్రియాంక గాంధీ.. ఇదేమిటని ఆశ్చర్యపోతున్నారా.. పట్టణంలోని 23, 24 వార్డుల్లో అభ్యర్థులు అగ్గనూరు విశాల, అగ్గనూరు బస్వం తరపున ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి లకు ఇద్దరు చిన్నారులు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ రూపంలో స్వాగతం పలికారు. వాళ్ల వేషధారణ చూసి మురిసిపోయిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే వారిని ఎత్తుకొని ఆశీస్సులు అందించారు. ఈ దృశ్యం వార్డు ప్రజలను విపరీతంగా ఆకట్టుకుంటుంది.



## బోసి నవ్వుల బంగారం రేపటి తరానికి నాయకత్వం

ఆమనగల్లు మూడవ వార్డు సాకిబండ తండాలో బిజెపి అభ్యర్థి తల్లోజు గీత ఆచారి బిజెపి కండువా వేసుకున్న గిరిజన చిన్నారిని ఎత్తుకొని ముద్దు .. మురిపెం చేశారు. చిన్నారి కూడా బిజెపికి జై అన్నట్టుగా చెయ్యెత్తి ఊపుతూ అందర్నీ నవ్వించారు.

-ప్రభాతవార్త, ఆమనగల్లు

## సోడా కొట్టి సేద తీర్చి...



**షాద్‌నగర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఎన్నికలు అంటేనే చిత్రాలు.. విచిత్రాలు.. సరదాలు.. సంతోషాలు.. ఎన్నో కనిపిస్తుంటాయి.. గెలుపు ఓటములపై నిరంతరం ఉత్కంఠగా ఉండే నాయకులు అవకాశం దొరికినప్పుడు సరదాగా ఎంజాయ్ చేస్తుంటారు.. ఆదివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా మెయిన్ రోడ్డు పై తిరిగిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గోలీసోడా కొడుతూ కనిపించగా, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి అల్లం, వెల్లుల్లి అమ్ముతూ, మరోచోట మటన్ షాప్ లో అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం మటన్ షాప్ లో కూడా దర్శనమిచ్చారు. సరదాగా సాగిన ఈ ప్రచారం ఓటర్లను విపరీతంగా ఆకట్టుకుంది.

# ఆడా ఉంటాం ఈడా ఉంటాం



ఓటుకు నోటు ఎఫెక్ట్

## షాద్‌నగర్‌లో వలస ఓటర్ల తీరు ఇదీ..

ఏడవ వార్డులో అత్యధికంగా గ్రామీణ ప్రాంతాల వారే..

సొంత ఊళ్లోనూ..ఇక్కడా ఓటు నమోదు

పంచాయతీ ఎన్నికలలో ఇక్కడ నుంచి అక్కడకు క్యూ..

మున్సిపల్ పోలింగ్‌లోనూ ఓటు హక్కు వినియోగానికి రెడీ

**షాద్‌నగర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఒక వ్యక్తికి ఒకచోట ఓటు ఉంటుంది.. ఒక్క నాయకుడిని మాత్రమే ఎన్నుకునే అవకాశం ఉంటుంది.. కానీ కొంతమంది రెండు చోట్ల ఓట్లను యధావిధిగా కొనసాగిస్తున్నారు.. ఒకవైపు తమ గ్రామాలలో సర్పంచులకు ఓటు వేస్తూ.. తాజాగా కౌన్సిలర్ ఎన్నికల్లో కూడా ఓటు వేసేందుకు సిద్ధమవుతున్నారు.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని 7వ వార్డులో నెలకొన్న పరిస్థితి ఇది.. మరో మల్కాజిగిరిగా చెప్పుకునే ఏడవ వార్డులో ఎక్కువ శాతం వివిధ గ్రామాల నుంచి వచ్చిన నివాసం ఉంటున్న వారు ఉన్నారు.. వారికి రెండు చోట్ల ఓటు ఉన్నది అనేది ప్రధాన ఆరోపణ.. వివరాల్లోకి వెళితే..పట్టణంలోని ఏడవ వార్డులో ఎక్కువ శాతం గ్రామీణ ప్రాంతాల నుంచి తమ పిల్లల చదువుల కోసం, ఉద్యోగాల నిమిత్తం, వ్యాపారాల నిమిత్తం వచ్చి ఉంటున్న వారు చాలామంది ఉన్నారు. తలకొండపల్లి, నిడదవెల్లి, కాకునూర్, రాయికల్, కిషన్ నగర్, హాజిపల్లి తదితర గ్రామాల వారు ఇక్కడ నివాసం ఉంటున్నారు. అంతేకాదు పరిశ్రమల్లో పని చేసేందుకు ఇతర రాష్ట్రాల వారు కూడా ఇక్కడ వార్డులో నివాసం ఉంటున్నారు. వీళ్ళందరికీ ఇక్కడ ఓట్లు ఉన్నాయి.. అలా ఉండటంలో తప్పులేదు. కానీ ఇక్కడే కాకుండా తమ తమ స్వస్థలాలలో కూడా వీరికి ఓట్లు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక వ్యక్తికి రెండుచోట్ల ఓట్లు ఉండడం ఏసీ నిబంధనల రీత్యా నేరం. కానీ ఈ నేరం యధావిధిగా కొనసాగుతుందనేది ఆరోపణ.

ఏడవ వార్డులో 3,724 మంది ఓటర్లు ఉండగా ఇందులో వందలకు పైగా ఓట్లు ఇలాంటివి ఉన్నాయి. అనేది ఆరోపణ. ఇదే ఆరోపణ పై ఆధారాలతో సహా గతంలో నాయకులు పోలీసులకు, అధికారులకు కొందరు స్థానిక నాయకులు ఫిర్యాదు చేశారు. కానీ దీనిపై ఇప్పటిదాకా అధికారులు ఎటు తేల్చలేదు. కాగా ప్రస్తుతం ఈ వార్డులో గత సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేసిన వారే మళ్లీ ఓటు వేసే అవకాశం ఉందని నాయకులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఎన్నికల అధికారులు, పోలీసులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎన్నికలకు ఇంకా నాలుగు రోజులు మాత్రమే సమయం ఉంది. మరి ఈ లోపల అధికారులు ఈ వ్యవహారంపై స్పందిస్తారా.. లేక చూసి చూడనట్లు వదిలేస్తారా.. అన్నది వేచి చూడాలి. ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఆయా గ్రామాలకు చెందిన ఓటర్లు ఇక్కడ పేర్లు నమోదు చేసుకుని రెండోసారి ఓట్లు వేయడానికి కూడా సిద్ధమవుతున్నట్లు సమాచారం. మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన వారితో సహా అక్కడ ఓట్లు వేసిన వారు చాలామంది ఇక్కడ ఓట్లు ఉన్నట్లు గుర్తిస్తున్నారు. ఎన్నికల్లో మీరు గనక ఓట్లు వేస్తే రభస జరిగి గొడవలు కూడా జరిగే అవకాశాలు ఉన్నాయి .

# నేటితో ప్రచారానికి తెర



స్థానికేతర నేతలు ఇక్కడ ఉండొద్దు

ఎన్నికల నియమావళిని పాటించాలి

ప్రలోభాలకు పాల్పడితే చర్యలు తప్పవు

## డిసిపి శ్రీధర్ స్పష్టీకరణ

**శామీర్‌పేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మూడుచింతలపల్లి మున్సిపల్‌లో ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రంతో ముగుస్తున్నందున ఎన్నికల నిబంధనల ప్రకారం మున్సిపల్ పరిధిలో ఓటరు కాని వారు రాజకీయ నాయకులు, కార్య కర్తలు, రాజకీయ సంబంధిత స్థానికేతరులు ఉండరాదని మల్కాజ్‌గిరి జోన్ డిసిపి శ్రీధర్ స్పష్టం చేశారు. ఆదివారం ఈ సందర్భంగా పేర్కొంటూ శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నందున ప్రచారం గడువు ముగుస్తున్నందున ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రచార గడువు ముగిసిన వెంటనే ఇతర ప్రాంతాలకు చెందిన రాజకీయ నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ పరిధిని విడిచి వెళ్లాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా కొనసాగితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలో భాలకు గురి చేసే చర్యలు, డబ్బు, మద్యం, బహుమతులు పంపిణీ చేయటం వంటి అక్రమ కార్యకలాపాలపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కల్గించే అవకాశం ఉన్న రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఉంటుందని, నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు. ప్రజలు స్వేచ్ఛా యుతంగ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్ని కలు నిర్వహించటమే పోలీస్‌శాఖ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని, అన్నారు. ఎన్నికల నియ మావళిని ప్రతి ఒక్కరు పాటించి పోలీస్‌శాఖకు సహకరించాలని డిసిపి శ్రీధర్ ప్రజలకు సూచించారు.

# దివ్యాంగులు ఏ ఇబ్బందీ రాకూడదు

### పోలింగ్ బూత్‌ల వద్ద వసతులపై కలెక్టర్ ఆదేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఈ నెల 11వ తేదీన మేడ్చల్ జిల్లాలోని మూడు మున్సిపాల్టీలు ఎల్లంపేట్, అలియాబాద్, మూడుచింతలపల్లి లో ఎన్నికలు (పోలింగ్) జరుగుతున్నందున ఓటు హక్కును వినియోగించుకోవటానికి దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సూచించారు.




పోలింగ్ ప్రక్రియలో దివ్యాంగులు చురుకుగా పాల్గొనేందుకు వారిని ప్రోత్సహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగుల ఓటర్ల సంఖ్యను బట్టి ర్యాంపులు, వీల్‌చైర్‌లు వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. దీనికి సంబంధించి పోలింగ్ సిబ్బందికి కూడ అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. వికలాంగులకు ప్రాధాన్య ప్రవేశ పాసులు జారీ చేయాలని, దివ్యాంగులు క్యూలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండ అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మనుచౌదరి సూచించారు.

# 13 ఏళ్లుగా ఎందుకీ జాప్యం?

## రైల్వే వంతెన నిర్మాణం పూర్తి చేయాలని మహిళల డిమాండ్

### భారీ ర్యాలీ..నినాదాలతో నిరసన

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెన పనులు త్వరగా పూర్తి చేసి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఘట్‌కేసర్ డివిజన్ ఇడబ్ల్యుఎస్‌కాలనీ చౌరస్తాలోని స్వామి వివేకానంద విగ్రహం నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ జగదాంబ థియేటర్, రైల్వేగేటు మీదుగా రహదారిపై బస్‌టెర్మినల్ ముందు నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. కొండాపూర్, బాలాజీనగర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ, గాంధీనగర్, మేడపాటినగర్, బృందావన్‌కాలనీ, ద్వారకానగర్ తదితర కాలనీల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్దపెట్టున నినాదాలతో హోరెత్తించారు. రైల్వేవంతెన నిర్మాణ పనులు చేపట్టి 13 సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి కాకపోవడంపై వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రైల్వేగేటు కారణంగా అత్యవసర సమయాల్లో కొందరు వైద్యం అందక చనిపోయారని, గత 15 ఏళ్లుగా రెండు ప్రభుత్వాలు, ముగ్గురు ఎమ్మెల్యేలు మారారని, మాజీ ప్రజాప్రతినిధులు ఎంతో పని చేశామని గొప్పలు చెబుతున్నారని వంతెన మాత్రం పూర్తి చేయించలేక పోయారని మహిళలు ధ్వజమెత్తారు.

పాత కాంట్రాక్టర్‌రు రద్దు చేయించిన మంత్రి మల్లారెడ్డి కొత్త కాంట్రాక్టర్ సత్తిరెడ్డికి టెండర్ ద్వారా ఆర్‌ఓబి పనులు అప్పగించి మూడు నెలల్లో పూర్తి చేయిస్తామని మల్లారెడ్డి హామీ ఇచ్చారని 3 సంవత్సరాలు గడుస్తుందని ఎమ్మెల్యే, కాంట్రాక్టర్ వచ్చి ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కెఎస్‌ఆర్ ఇఫ్రా హోల్డింగ్స్ కాంట్రాక్టర్ బైపాస్ రహదారి వంతెన పనులు వేగవంతగా చేస్తూ ఆర్‌ఓబీ పనులను మాత్రం తక్కువ కార్మికులతో ఆలస్యంగా చేయిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.




ఘట్‌కేసర్‌లో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న పలు కాలనీల మహిళలు

ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తమ స్వార్థ రాజకీయాలతో పేరు కోసం పాకులాడుతూ సోషల్‌మీడియాలో గొప్పలు చెబుకుంటున్నారని, బాధితులకు నష్టపరిహారం చెల్లించడం, రైల్వేవంతెన సకాలంలో పూర్తి చేయించడంలో ఘోరంగా విఫలమయ్యారని అందుకే గేటు అవతల కాలనీ మహిళలు ఆందోళన చేపట్టామని తెలిపారు. నిరసన ర్యాలీ సందర్భంగా డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ జె.శ్రీనివాస్, ఎస్‌ఐలు బి.ప్రభాకర్‌రెడ్డి, ఎ.శేఖర్, రాఘవేంద్ర, షేక్‌హీనాలు సిబ్బందితో ఏలాంటి గొడవలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### ఆర్‌టిసి బస్సుడ్రైవర్ నిర్లక్ష్యం ఫలితం

**యాచారం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని దేవరకొండ ఆర్టిసి బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా ఆ జాగ్రత్తతో ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచాల మండలం దాత్‌పల్లి అనుబంధ గ్రామమైన వెంకటేశ్వర తండాకు చెందిన ఆర్య నాయక్ (50) యాచారం వ్యవసాయ సహకార సంఘంలో యూరియా కొనుగోలు చేయడానికి వచ్చి ప్రమాదాన్ని గురై అక్కడికక్కడే మృతి చెందారు. హైదరాబాదు నుండి దేవరకొండ వెళ్తున్న ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు యాచారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద స్పీడ్ బ్రేకర్లు ఉన్న విస్మరించి అతివేగంగా మొండి గౌరెల్లి వెళ్లే దారిలో బైకును ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న హర్యానాయక్ పది మీటర్ల దూరంలో పడి అక్కడికక్కడే మరణించారు. 108లో తీసుకెళ్లడానికి ప్రయత్నించిన అప్పటికే అమృత చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి నలుగురు కూతుర్లు ఒక అబ్బాయి. వృత్తిరీత్యా హైదరాబాదులో ప్యాసింజర్ ఆటో నడుపుకుని, ఊర్లో వ్యవసాయం చేసుకొని జీవనం సాగించేవాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైభవంగా సమతా కుంభ్ ఉత్సవాలు హాజరైన చిన్నజీయర్ స్వామి 2



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న వజ్రేశ్‌యాదవ్

## అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలకూ ప్రాధాన్యం ఇస్తున్నాం

### మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ ఇవ్వండి

### డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్

**శామీర్‌పేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతుందని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మెజార్టీతో గెలిపించాలని మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ కోరారు. ఆదివారం మూడుచింతలపల్లి మున్సిపాల్టీలోని కేశవరం, కేశ్వాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో కాలనీల్లో పర్యటించి కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చిన విధంగ దశల వారీగ వాటిని అమలు చేస్తుందన్నారు.

ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే, మున్సిపాల్టీ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుందామని మరింత అభివృద్ధిని చేస్తామని అన్నారు. గ్రామాల వార్డుల ప్రజలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. గత పదేళ్లలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసుకోవటానికి అవకాశం ఉంటుందని డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. కేశవరం, కేశ్వాపూర్ గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ, పలువురు పార్టీ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ మయంగా గాంధీనగర్ కాలనీ

### ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**షాద్‌నగర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** షాద్ నగర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే బీఆర్‌ఎస్ పార్టీ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 28వ వార్డులో బీఆర్‌ఎస్ అభ్యర్థి చేగూరి లక్ష్మీ ప్రసన్న వేణుగోపాల్‌కు మద్దతుగా బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కాలనీవాసులు బీఆర్‌ఎస్ నాయ కులకు, 28వ అభ్యర్థికి బ్రహ్మరథం పట్టారు. అంజయ్య యాదవ్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో షాద్ నగర్ మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. పట్టణంలోని వివిధ కాలనీలలో సిసి రోడ్లు అంతర్గత మురుగు కాలువలు తాగునీటి వసతి వీధి దీపాల ఏర్పాటు వంటి ప్రజల అవసరాలకు కావాల్సిన వసతులను కల్పించడం జరిగిందని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం బీఆర్‌ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని అన్నారు.



## ఇసి నిబంధనలకు నీళ్లు

### ప్రచారకర్తలకు ప్రతిరోజు నగదు, భోజనంతో పాటు మద్యం

### వార్డుకు రూ.10 లక్షలు దాటిపోతున్న ఖర్చు

**ఆమనగల్లు, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:** భవిష్యత్తులో ఎన్నికల బరిలో పోటీ చేయాలంటే సామాన్య మానవుడు భయపడే స్థాయికి పరిస్థితులు దిగజారాయి. ప్రజాసేవ కొరకు ప్రజాప్రతినిధిగా రావాలంటే లక్షల నుండి కోట్ల రూపాయల ఖర్చు చేయవలసి పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో బలబలాలను ప్రదర్శించేందుకు అభ్యర్థులు చేస్తున్న వ్యయం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో చర్చనీయాంశంగా మారింది. ఒక వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయాలంటే ఇంత ఖర్చు పెట్టాలా అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రజాసేవ చేయాలంటే ఇంత వ్యయప్రయాసలు గురికావాలా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఆమనగల్లులో ఎన్నికలు మునుపెన్నడు లేని విధంగా కాస్ట్లీగా మారిపోయాయనే చర్చ సాగుతోంది. ప్రచారంలో బలాబలాల ప్రదర్శనకు వెనకాడకపోవడంతో పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు ప్రచార కూలీలను సైతం వినియోగిస్తున్నారు. వీరికి ఆఫర్‌లతో నగదుతో పాటు మద్యం, భోజనాలు అందిస్తున్నారు. దీంతో అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మహిళలు, పురుషులు, యువత, వృద్ధులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. కొందరైతే ఉదయం ఒక పార్టీకి, సాయంత్రం మరో పార్టీకి ప్రచారం చేస్తూ ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు. అలాగే ఉపాధి కొరకు ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన ఓటర్లను రప్పించ్చి లబ్ది పొందేందుకు అభ్యర్థులు ప్రత్యేక ఆఫర్లు, రాకపోకల ఖర్చులు ఇస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కాగా ఆమనగల్లు బల్దియాను కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ, బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని హోరా హోరీగా పోటీపడుతున్నాయి. దీంతో ఎన్నికల ఖర్చు తడిసి మోపడవుతుందనే వాదనను ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం ఏ నలుగురు ఒక చోటికి చేరిన ఎన్నికల ఖర్చు, అభ్యర్థుల బలాబాలాలు, గెలుపు అవకాశాలు ఎవ్వరికి ఎక్కువగా ఉన్నాయో ముచ్చటించుకుంటున్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒకవార్డు అభ్యర్థి రూ.1 లక్షకు మించి ఖర్చు చేయకూడదని నిబంధన ఉంది. కానీ ప్రస్తుత అభ్యర్థులు పెడుతున్న దాదాపు రూ.10 లక్షలు ఖర్చు దాటిపోతోందని అంచనా. ఓటర్లను ఆకర్షించేందుకు డిజె సౌండ్లు, ప్రచార రథాలు మోత మోగిస్తుండగా, కొంతమంది కళాజాత బృందం వాడుకుంటున్నారు. అలాగే ఈసారి గోడపత్రికలు కూడా పెద్ద ఎత్తున విచ్చలవిడిగా వినియోగిస్తున్నట్లు కూడా కనిపిస్తోంది.

## అణిచివేయాలని చూస్తే వారికీ అదే గతి..దూసరి శ్రీనివాస్‌గౌడ్


కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ దంపతులను సన్మానిస్తున్న మహిళలు, బిఆర్‌ఎస్ కార్యకర్తలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** అణచివేయాలని ప్రయత్నిస్తే వారికీ ఆగతేపడు తుందని బిఆర్ఎస్ సీనియర్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం అంబర్‌పేటలోని మహా రాణప్రతాప్ ఫంక్షన్‌హాల్‌లో గోల్నాక డివిజన్ అభివృద్ధిపై ప్రజలకు నివేదిక కార్యక్రమం జరిగింది. గోల్నాక కార్పొరేటర్‌గా దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఐదేళ్ల పూర్తవుతున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా దూసరి రాజకీయ ప్రత్యర్థులకు సవాల్ విసురుతూ మాట్లా డారు. తాను సన్నని కరెంట్ తీగలాంటివాడినని, దాన్ని పట్టుకోవాలని ప్రయత్నిస్తే మాడి.. మసైపో తారని హెచ్చరించారు. తాను అందరికి వెలుగునిచ్చే కరెంటు తీగలాంటివాడినని గుర్తుపెటుకోవాలన్నారు. తనను చెక్‌పెట్టాలని ప్రయత్నిస్తే వారికే ఆ గతి పడుతుందని హెచ్చరికలు జారీ చేశారు. ఒకరికి అపకారం చేయడం తన బెడ్‌లో లేదన్నారు. పేద కుటుంబానికి చెందిన తాను బ్యానర్ కట్టే స్థాయి నుంచి లీడర్ స్థాయికి చేరుకున్నానంటే దానికి కారణం గోల్నాక డివిజన్ ప్రజలకు నిస్వార్థంగా అందించిన సేవలన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదు రైనా గోల్నాక ప్రజల పక్షాన పోరాటం ఆగదన్నారు. బఫర్ జోన్ పరిధిలోని మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని నిరుపేదల కోసం మినీ ఫంక్షన్ హాల్ లేదా ప్రజావసరాలకు వినియోగించేందుకు కృషిచేశానని, కొద్దిమంది అడ్డుకోవడంతో అది ఆగిపోయిందని చెప్పారు. ఆ భూమిని ప్రజలకు చెందేలా చివరి వరకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. హిందూ శ్మశానవాటిక అభివృద్ధి చేస్తున్నారు. కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో అందరి ఆశీస్సులు, సహకారంతో 38.26 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. నాటి కెసిఆర్ ప్రభుత్వ హయాంలో మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు, స్థానిక ఎంపి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సహకారంతో డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పరిచానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోల్నాక డివిజన్ పరిధి లోని బస్తీలు, కాలనీలవారిగా ఐదేళ్లుగా చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను పుస్తకం రూపంలో ప్రచురించిన ప్రత్యేక నివేదికను ఆత్మీయ సమ్మేళ నంలో ఆవిష్కరించారు. అంతకుముందు బిఆర్ఎస్ కళాకారుల బృందంతో జరిగిన ఆటపాటలు ఆకట్టుకున్నాయి.

## సంకల్ప యాత్రలో..
## టాలీవుడ్ నిర్మాత బండ్ల గణేష్‌ను కలిసిన జిల్లెల్ల బాల్‌రెడ్డి

**(నందిగామ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త) :** ప్రముఖ టాలీవుడ్ నిర్మాత, షాద్నగర్ పట్టణానికి ,సినీ నిర్మాత,హాస్యనటుడు, యాక్టర్ బండ్ల గణేష్‌ను ఆదివారం నందిగామ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లెల్ల బాల్ రెడ్డి తిరుపతి సమీపంలో పాదయాత్రలో కలిశారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వీరాభిమానిగా తలపెట్టిన బాబు సంకల్ప యాత్రలో భాగంగా పాదయాత్రగా వెళ్తున్న గణేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాసేపు ఇరువురు మాటామంతి నిర్వహించారు. కలియుగ ఆరాధ్య దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులతో మీరు తలపెట్టిన కార్యం నెరవేరుతుందని బండ్ల గణేష్ ను ఉద్దేశించి బాల్ రెడ్డి మాట్లాడారు. కొన్ని గంటల్లోనే తాను కుటుంబ సభ్యులతో దర్శనం చేసుకొని వస్తున్నట్లు గణేష్‌తో తన ఆనందాన్ని పంచుకున్నారు. సినీ యాక్టర్ ను కలిసిన వారిలో పృథ్వి రెడ్డి, చరణ్ రెడ్డి, కుందారం ఆనంద్ రెడ్డి తదితరులు ఉన్నారు.


సినీ నిర్మాత బండ్ల గణేష్ పాదయాత్రలో పాల్గొన్న నందిగామ కాంగ్రెస్ నేత జిల్లెల్ల బాల్రెడ్డి

## సమస్యల పరిష్కారమే ధ్యేయం: కార్పొరేటర్

**అల్వాల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని వెంకటాపురం కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కానాజీగూడ శ్రీనివాస కాలనీలో 12 లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. డివిజన్ పరిధిలో అన్ని ప్రాంతాలులో రోడ్లు ఏర్పాటును పూర్తిచేశామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు అనీల్ కిషోర్, ప్రభాకర్ వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెను జయప్రదం చేయండి

**ముషీరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** బీజేపీ కార్మిక వ్యతిరేక విధా నాలకు నిరసనగా ఫిబ్రవరి 12 వ తేదీ చేపట్టిన సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియూ హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్షులు ఎం.దశరథ్ పిలుపునిచ్చారు. ముషీరాబాద్‌లోని సిఐటియు నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించు కున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను కుదించి, నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ఈబిల్లులకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న ఆర్టీసీ కళ్యాణ మండపం నుంచి ఇందిరాపార్కు వరకు జరిగే భారీ ర్యాలీలో కార్మికులంతా పాల్గొని, జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్, జోన్ నాయకులు ఎం.ఎ.బాబు, ఏ.బాబు, శ్రీహరి, జ్యోతి, లత, శాంత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా
## చెన్నకేశవుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** పాతబస్తీ చాంద్రాయణ గుట్ట కేశవగిరిపై వెలసిన స్వయంభుః శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్స వాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఉత్సవాలలో భాగంగా ప్రధాన అర్చకులు కంజర్ల ప్రతాపాచార్యులు, అర్చకులు పరాం కుశం సుధీర్‌కుమారాచార్యులు, కంజర్ల ప్రణయ్‌కుమారాచార్యులచే సేవా కాలం, బాలభోగం, అంకురార్పణ, పుణ్యావాచనం, అగ్నిప్రతిష్ఠ, కుంభా వాహన, చతుస్థానార్చన, ధ్వజారోహనం, బలిహరణ, సాయంత్రం పారా యణం, మూలమంత్ర హవనం, పూర్ణాహుతి, భేరితాడనం, దేవాతా హ్వానం, శాత్తుమొర, తీర్థప్రసాద వినియోగం తదితర పూజా కార్యక్రమా లను మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. సమీప బస్తీల భక్తులు హాజరై స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో బ్రహ్మో త్సవ కమిటీ సభ్యులు ఎ.మహేష్‌గౌడ్, ఎ.శ్రీధర్, కె.శైలేష్, బి.వందన, ఆర్.విజయలక్ష్మి పాల్గొన్నారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రెండవ రోజైన సోమవారం రాత్రి 7 గంటలకు స్వామివారు అమ్మవార్ల ఎదుర్కొళ్లను నిర్వహించనున్నారు.

## జాంబాగ్ డివిజన్‌ను అభివృద్ధి చేశా : కార్పొరేటర్

**అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరిం చేందుకుగాను తన శక్తి వంచన లేకుండా కృషి చేసినట్లు జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ తెలిపారు. డివిజన్ పరిధిలో పైపులైన్, డ్రైనేజీ, సిసిరోడ్డు అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పాటు మంచి నీటి పైపులైన్, డ్రైనేజీ పైపులైన్, సిసి రోడ్డు, విద్యుత్ దీపాలు, కమ్యూటి నిర్మాణ పనులను చేయించినట్లు వివరించారు. తనపై నమ్మకం ఉంచి ఐదు సంవత్సరాల క్రితం బిజెపి ఓటు వేసి గెలిపించిన ప్రజలకు అందుబాటులో అనేక అభివృద్ధి పనులతోపాటు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప ధర్మశాస్త్ర సేవ సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** అయ్యప్ప ధర్మశాస్త్ర సేవసమితి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ గాంధీ, పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రుల్లో 350 మంది అన్నార్తులు, అభాగ్యులు, రోగి సహాయకులకు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పదేళ్లుగా అనేక సామాజిక, ఆధ్మాత్మిక సేవ, ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టామని నిర్వాహ కులు తెలిపారు. శిల్పినగర్, బోరబండ ఫేజ్-3కు చెందిన ప్రముఖ ఫైట్ మాస్టర్ పొందర కామేశ్వరరావు(పీఎన్‌బాజీ) కుమారి దంపతులు ముఖ్య అతిథులుగా హజరయ్యారు. కార్యక్రమంలో చింతల్ అయ్యప్ప ధర్మశాస్త్ర సేవ సమితికార్యదర్శులు వెంకటేష్ (బొంబాయి గురుస్వామి), పుల్లారావు, సమితి ప్రతినిధులు కేవీ రాజేంద్ర ప్రసాదరావు, సుబ్రహ్మణ్యం, కృష్ణ మూర్తి, ఈశ్వర్‌రెడ్డి, కిషోర్, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, రామకృష్ణ, లింగమయ్య, కనకదుర్గ, అపర్ణ, నాగయశస్వీ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి : శ్రీశైలంగౌడ్

**నిజాంపేట్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** గజ్వేల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి ఆదివారం గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని మల్లన్న సాగర్ నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ కాలనీల పరిధిలోని 8వ, 9వ, 10వ, 11వ, 12వ, 19వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పూర్తిస్థాయి నిధులు అందాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని బలపర్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థు లకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సిద్దిపేట డీసీసీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, బండి రమేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డివిజన్‌లోని ప్రతి బస్తీ అభివృద్ధికి కృషి
### కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి

**చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** గౌలిపురా శ్రీరామ్‌నగర్ కాలనీలో గల కమ్యూనిటీ హాలు మొదటి అంతస్థు నిర్మాణ పనులను ఆ డివిజన్ కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో గల కమ్యూనిటీ హాలు మొదటి అంతస్థు నిర్మాణానికి సుమారు రూ.20లక్షల నిధులను మంజూరు చేయించినట్లు తెలిపారు. డివిజన్‌లోని ప్రతి బస్తీని అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. రోడ్లు, డ్రైనేజీ, కచ్చామోరీ, మంచినీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, కమ్యూనిటీ హాళ్ల తదితర పనులతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గౌలిపురా డివిజన్ బిజెపి అధ్యక్షులు ఇ.సుమన్ కుమార్ ముదిరాజ్, జిల్లా మీడియా కార్యదర్శి జి.రఘుకాంత్, సీనియర్ నేతలు కె.రాజ్ కుమార్, బి.రమేష్ యాదవ్, హరీష్, గౌతమ్, బస్తీవాసులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వైద్యశాలలు ఉచిత వైద్య శిబిరాలకు ప్రాధాన్యతనివ్వాలి : ఎమ్మెల్యే పద్మారాగౌడ్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమన్యాలు పేదలు అధికంగా నివసించే ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలను విస్తృతం చేయాల్సి న అవసరం ఉందని మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ అన్నారు. నామాలగుండులో ఏర్పాటైన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు వైద్య సేవలను అందిబాటులోకి తేవడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సకాలంలో వైద్య సేవలు అందని కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, రోగ నిర్ధారణ పరీక్షలు జరిపించుకోవడం కోసం గగనంగా మారిందన్నారు. ఆస్పత్రిని ఆశ్రహిస్తే ఖర్చులను తట్టుకోలేక చాలా మంది దూరంగా ఉంటూ ప్రాణాలను సైతం కోల్పోతున్నారని వివరించారు. ప్రైవేట్ వైద్యశాలలు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సామల హేమ, ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ దివ్య భండారి, సన్ రైజ్ దయాగ్నొస్టిక్ నిర్వాహకుడు జగన్, సుంకు రామచందర్, వైద్య నిపుణులు, నాయకులు పాల్గొన్నారు.

## అమెరికా యుద్ధోన్మాదంపై మేధావుల గళం
### సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :** దేశంలో వేగంగా పడిపోతున్న రూపాయి విలువ, అంతర్జాతీయంగా అమెరికా అనుసరిస్తున్న యుద్ధోన్మాద విధానాలు సామాన్య ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయని పలు వురు మేధావులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుంద రయ్య విజ్ఞాన కేంద్రంలో తరిమెల నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "రూపాయి విలువ పతనం, అమెరికా యుద్ధోన్మాద దాడులు ప్రజలపై ప్రభావం" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ వై. సుధీర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రొ. డి.నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ మార్కెట్ లో డాలర్ ఆధిపత్యం, సామ్రాజ్యవాద దేశాల కుట్రల వల్ల భారతీయ కరెన్సీ బలహీనపడుతోందని, దీని ప్రభావం నిత్యావసర వస్తువుల ధరల పెరుగుద లపై తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. ప్రముఖ చరిత్ర కారులు ప్రొ. వకుళా భరణం రామకృష్ణ మాట్లాడుతూ.. చరిత్ర పుటల్లో సామ్రాజ్యవాద దేశాల యుద్ధ కాంక్ష వల్ల మానవాళి ఎదుర్కొన్న నష్టాలను వివరించారు. కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ ప్రొ. తోట. జ్యోతీరాణి దేశ ఆర్థిక స్థితిగతులు, సామాన్యుడిపై పడుతున్న భారాల గురించి విశ్లేషించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.కె రచించిన "చారిత్రక భౌతిక వాదం ఒక పరిచయం" అనే పుస్తకాన్ని వక్తలు ఆవిష్కరించారు. సమాజాన్ని శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకోవడానికి ఇలాంటి రచనలు ఎంతో అవసరమని వారు అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో తరిమెల నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు, మేధా వులు, విద్యార్థులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నిజాంపేట్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** 11 కెవి నిజాంపేట, ఎస్ఎంఎస్, ఎస్ఎల్‌జి, వెంకట్ ప్రణీత్, మావిల్లాస్, తరుణ్ భస్వానీ ఫీడర్లలో నేడు ఉద యం 10 నుండి మధ్యాహ్నం 3 వరకు కాకతీయ నగర్, హిల్ కౌంటీ రోడ్, ఎస్సి కాలనీ, బాచుపల్లి జిపి, బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా, శ్రీ హోమ్స్ కాలనీ, ఎఎస్ఆర్ బృందవన్ కాలనీ, ప్రణీత్, తరుణ్ భస్వానీ, మా విల్లాస్, కౌసల్య కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని బాచుపల్లి, ఏఈ ఎ.శశిధర్ ఓ ప్రకటనలో కోరారు.

## కాంగ్రెస్ నేత శ్రీనివాస్‌రావు మృతి

**మెహిదీపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** కార్వాన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి శ్రీనివాసరావు మృతి చెందారు. దీంతో కార్వాన్‌లోని ఆయన ఇంటి వద్ద విషాదఛాయలు అలుముకున్నాయి. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పసునూరి శ్రీనివాసరావు మృతి విషయం తెలుసుకున్న కార్వాన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ ఉస్మాన్ బిన్, నాయకులు మిత్ర కృష్ణ, బిజ్జ దుర్గాప్రసాద్, సంతోష్ గౌడ్ లు సందర్శించి నివాళుల ర్పించారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. క్రమశిక్షణ గల కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడంతో పాటు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు.

## పేదలకు నీడనిచ్చేది ఎర్రజెండానే
### సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

**షాద్‌నగర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మున్సిపాలిటీ ఎన్నికలలో పేద ప్రజలు ఆదరిస్తే అభివృద్ధి చేస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు ఆదివారం నాడు ఫరూక్నగర్ ప్రజలకు ఎన్నికల ప్రచారంలో భాగంగా వీధి, వీధి తిరుగుతూ ప్రజలను కలుస్తూ సమస్యలు తెలుసుకుంటూ ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ, 13 వ వార్డులో ఇప్పటికి పేద ప్రజలకు సొంత నివాస గృహాలు లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. చిన్న, చిన్న పూరి గుడిసెలలో నివసిస్తూ కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని రెండు మూడు రోజులకు ఒకసారి నీళ్లు రావడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఈ కాలనీలో ఎక్కువగా పాత ఇనుప సామాన్లు కొనుగోలు అమ్మకాలు పై ఆధారపడి జీవించే కుటుంబాలు ఎక్కువగా ఉండటం వల్ల రోజు నిత్యం ప్రజలు అనేక సమస్యలతో సతమత అవుతున్నారు కనీసం రోడ్డు సౌకర్యం కూడా సరిగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కాలనీలో ఎక్కువగా పేదరికంలో ఉండి కనీసం పిల్లలకు చదువు కొనే అవకాశం లేకుండా ఉందని రోజువారి కూలి చేస్తేనే ఇల్లు గడిచే పరిస్థితి ఉన్న అనేక రకాల కార్మికులు ఈ కాలనీలో నివాసం ఉంటున్నారని అన్నారు. మార్కెట్లో పనిచేసే చోట కూలీలు, మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులు లోడింగ్ అన్ లోడింగ్ చేసే కార్మికులు ఎక్కువగా ఉన్నారని లారీ డ్రైవర్లు డీసీఎం డ్రైవర్లు సొంతంగా ఆటో నడుపుకునే కార్మికులు ఇన్ని రకాల కార్మికులు ఉన్న ఈ కాలనీలో కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని అన్నారు. వార్డు అభ్యర్థి జరీనా బేగం అలిముద్దీన్ మాట్లాడుతూ ఈ వార్డు ప్రజలు తనను, ఆదరించి ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని ఆయన సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు నాయకులు శ్రీను నాయక్ ముకిత్. మహి ముద్దీన్ బసి రుద్దీన్ ఈశ్వర్ బి సా సాయిబాబు శ్రీకాంత్ నరసింహ బేరి శ్రీనివాస్ మహమ్మద్ బాబు రాజు వెంకటేష్ బాలరాజు శివ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు దూరమై.. గుండె బరువై
### కుమిలిపోయి కాటికి దగ్గరైన కన్నతల్లి
### మరోపక్క భర్త లేక బతుకు బారమై తల్లడిల్లుతున్న భార్య పిల్లలు.

**నందిగామ, ఫిబ్రవరి 8 ,ప్రభాతవార్త:** నవ మాసాలు మోసి కనిపించిన చేతికొచ్చిన కొడుకు కనిపించకపోతే ఆ తల్లి పడే బాధ అంతా ఇంత కాదు.. పిల్లలకు ఆలనా పాలనా చూసే తండ్రి కనిపించక పోవడంతో ఆ కుటుంబ పరిస్థితి ఎలాంటిదో అందరికీ తెలిసిందే. వివరాల్లోకి వెళితే.. నందిగామ మండలం సిడితండాగ్రామ పంచాయతీ పరిధిలోని తాటి గడ్డ తండాకు చెందిన జటావత్ శ్రీను నాయక్ గత నెల డిసెంబర్ 20వ తేదీన తన బంధువులతో కలిసి శబరిమలదైవ దర్శనం కోసం వెళ్లారు. ఆయన అక్కడ తప్పిపోయారు. ఈ ఘటన జరిగి ఈరోజు వరకు 50 రోజులు కావస్తుంది .తలకొరివి పెట్టాల్సిన కొడుకు కళ్ళముందే కానరాక పోవడంతో శ్రీను తల్లి జెమిని (65) కుమిలి పోయి గుండె లవసేలా ఏడ్చి ఏడ్చి మంచం పట్టింది. ఇది ఇలా ఉండగా తప్పిపోయిన శీను భార్య యమునా తన ఇరువురు పిల్లలతో బతుకు బారమై కన్నీరు మున్నీరైన తీరును అక్కడున్న వారందరూ కంటతడి పెట్టారు. ఏది ఏమైనా తల్లికి దూరమైన కొడుకు.. భార్యకు దూరమైన భర్త కోసం మానవతా దృక్పథం ఉన్న ప్రజాప్రతినిధులు స్పందించి తమ వంతు ఉదార స్వభావాన్ని చూపి ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాల్సిందిగా ఆ కుటుంబం వేడుకుంటుంది.


కొడుకు దూరమయ్యాడనే బెంగతో కుమిలి కుమిలి చావుకు దగ్గరైన జెమిని.

## అశోక చక్రం తిరుగుతోందా..

**షాద్‌నగర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మీ తమ్ముడిలా వార్డులో ఉంటున్నా.. మీ కొడుకులా సేవలు అందిస్తున్న.. దశాబ్ద కాలంగా భారతీయ జనతా పార్టీకి విజయాన్ని అందించాలని తాపత్రయపడుతున్నా.. ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. అంటూ వైరల్ అవుతున్న వీడియోలు ప్యాట అశోక్ వైపు దృష్టిని మళ్ళిస్తున్నాయి. 9వ వార్డు నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్ ఇటీవల కిషన్ రెడ్డి సమక్షంలో మాట్లాడుతూ గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోవడం జరిగిందని, ఈ విడత ఒక్క అవకాశం ఇచ్చి నన్ను ముందుకు నడపాలని కోరాడు. తాను ప్రసంగించేటప్పుడు తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. కంటతడి పెట్టి అందరిని కదిలించాడు. మరోవైపు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ అశోక్ కు విజయాన్ని అందిస్తే ఈ వార్డును అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పడం విశేషం. ఈ నేపథ్యంలో వార్డు ప్రజలు అశోక్ మీద ప్రత్యేక దృష్టి సారించారు. పరిస్థితి ఎలా మారిందంటే 28 వార్డుల్లో ఒక్క వార్డు బిజెపి కొట్టుకుపోయే అవకాశం ఉందని, ఇది బిజెపికి మొదటి గెలుపు అవుతుందని జనం అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ప్యాట అశోక్ దానిని నిజం చేసే పనిలో మునిగిపోయాడు. ఇంటింటి ప్రచారం ద్వారా ప్రతి ఒక్కరిని కలుస్తూ, మాట్లాడుతూ ఆకట్టుకుంటున్నాడు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కృషి చేయాలి



అంబేద్కర్‌కు నివాళులు అర్పించి ప్రమాణం చేస్తున్న భానుప్రకాద్, అరుణ్‌కుమార్

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగస్ఫూర్తిని ప్రజలలోకి తీసుకువెళ్లడం అభినందనీయమని కాస్పియన్ వర్సిటీ వైద్యవిద్యార్థి బెల్లె భానుప్రసాద్ అన్నారు. ఘట్‌కేసర్‌లలో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 252వ వారం నిత్యపూల మాళ కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కజకిస్తాన్ దేశంలోని కాస్పియన్ విశ్వవిద్యాలయంలో ఎంబిబిఎస్ డిగ్రీని పూర్తి చేసిన బెల్లె భానుప్రసాద్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు.

భారత రాజ్యాగాన్ని రచించి ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని ఆయన కొనియాడారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికపై అందరి చేత ప్రమాణం చేయించారు. మాత రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు.

ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు మీసాల మల్లేశ్, మాజీ సర్పంచ్ పొతబత్తిని స్టీవెన్, నాయకులు బండారు రాందాసు, కడప బిక్షపతి, మొల్గురం పాండు, బల్వంత్‌రావు, రాంచందర్, తిరుపతి, సురేశ్, స్వామి, పరశురాం, కుమార్, యాదగిరి, శేఖర్, మహేశ్, భానుప్రసాద్, అంజయ్య, రవీందర్, గణేశ్‌గౌడ్, విష్ణు, అఖిల్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన సమతా కుంభ్ ఉత్సవాలు

**శంషాబాద్, ఫిబ్రవరి 8: ( ప్రభాతవార్త);** సమతాకుంభ్-2026 బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ముచ్చింతల్ శ్రీరామనగరంలోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో చివరి ప్రధాన ఘట్టంగా నిర్వహించిన రథోత్సవం అనంతరం చక్రస్నానం కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ, మానవ దేహం ఒక రథంలాంటిదని, ఆ రథంలో ఆ దేవదేవుడు నివసిస్తున్నాడని చాటి చెప్పే మహోత్సవమే రథోత్సవమని పేర్కొన్నారు. జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలు రథచక్రాల్లాంటివని, వాటిని సమతతో నడిపించేదే జీవన ప్రయాణమని భక్తులకు సందేశమిచ్చారు. రథోత్సవంలో మై హోమ్ గ్రూప్ చైర్మన్ జూపల్లి రామేశ్వరావు కుటుంబ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన చక్రస్నానంలో చిన్న జీయర్ స్వామి స్వయంగా పాల్గొని శ్రీరామచంద్రుల వారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం కోనేరులో పెరుమాళ్లతో సహా ప్రవేశం చేసి చక్రాస్నానం ఉత్సవానికి శుభాంతం పలికారు.









## మరోసారి అవకాశమివ్వండి

### బిఆర్‌ఎస్ అభ్యర్థి ఆరిఫా బేగం

**షాద్‌నగర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రచాంలో దూసుకు వెళుతోంది.19 వ వార్డులో ఆదివారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఆ పార్టీ అభ్యర్థి ఆరిఫా బేగం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రతి వార్డులోను కాలువలు, రహదారుల నిర్మాణంతో పాటు మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ఇంటింటికి తాగునీరు ఏర్పాటు చేశారని వెల్లడించారు. అదేవిధంగా పట్టణ ప్రధాన రహదారి, పాత జాతీయ రహదారి విస్తరణ కార్యక్రమం తమ హయాంలోనే జరిగాయన్నారు. ప్రతి చోటా ట్యాంకులు నిర్మించి ఏ కాలనీకి కూడా తాగునీటి ఇబ్బంది ఏర్పడకుండా చేసిన ఘనత అంజయ్య యాదవ్ దే అని అన్నారు. గత ఎన్నికల్లో అఖండ మెజార్టీ అందించిన ప్రజలు మరోసారి తనకు అవకాశం ఇస్తే సంపూర్ణ అభివృద్ధి జరుగుతుందని టిఆర్ఎస్ అభ్యర్థి ఆరిఫా బేగం స్పష్టం చేశారు. తన బిడ్డ అడ్డుతో కలిసి వార్డు అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం ఉన్నా లేకపోయినా అభివృద్ధి బాధ్యత తమదేనని ఆమె అన్నారు.


ప్రచారంలో పాల్గొన్న ఆరిఫా బేగం అడ్డు

# వాసవిక్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ : గంప శ్రీనివాస్**

**సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి యేటా సుమారు రూ.60 కోట్లతో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్ అన్నారు. చిన్నకోడూరు మండల పరిధిలోని గోపులాపురం యూపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం గంప వెంకట్ రాజం జ్ఞాపకార్థం మైక్ సెట్‌ను అందజేసి మాట్లాడారు. వాసవిక్లబ్ పేదల కోసం చేపడుతున్న సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తండ్రి గంప వెంకట్ రాజం జ్ఞాపకార్థం పాఠశాలకు మైక్ సెట్‌ను అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ సిద్దిపేట అధ్యక్షులు కూర శ్రీనివాస్,క్లబ్ ఐపిసి గంప కృష్ణమూర్తి, ప్రతినిధులు నాగమల్లి కిషన్, బుక్క అరుణ్,నాగమల్లు సంధ్య, బొక్క శివ, సంతోష్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



యుపిఎస్ పాఠశాలకు మైక్ సెట్‌ను అందిస్తున్న దృశ్యం

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**ఎస్ఐ సౌజన్య**

**బెజ్జంకి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** కోహెడ మండలంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోందని మండల పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సౌజన్య తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లే రైతులు ఇతర అవసరాలకు వెళ్లే వారు ఒంటరిగా వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మూగజీవను ఇంటి పరిసర ప్రాంతాల్లో భద్రపర్చుకోవాలన్నారు. రాత్రి వేళాల్లో వ్యవసాయ బావులకు వద్దకు వెళ్లే రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## హైదారాబాద్ కరాటే లీగ్-2026లో...

# మెడల్స్ సాధించిన దుద్దెడ గ్రామస్తులు

**కొండపాక, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఒకినావ బినర్యు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైదారాబాద్ కరాటే లీగ్-2026లో కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన వడ్లకొండ ఆర్యన్ జూనియర్ కటాస్ విభాగంలో గోల్డ్ మెడల్, కుమితే(స్పారింగ్) విభాగంలో గోల్డ్‌మెడల్, గున్నాల రిషివర్ధన్‌గౌడ్ స్పారింగ్ కటాస్ విభాగాలలో సిల్వర్ మెడల్ గెలుచుకున్నట్లు దుద్దెడ కరాటే సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ తిరుపతి,నర్సింలు తెలిపారు.



# ఇరుముడులతో శివదర్శనానికి బయల్దేరిన శివస్వాములు

**చౌటకూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు నుంచి శివస్వాముఉలు ఆదివారం ఇరుముడులు కట్టుకుని జ్యోతిర్లింగాల దర్శనానికి బయలెక్కారు. నిష్టనియమలతో దీక్షలు చేపట్టి శ్రీశైలంతో పాటు 10 జ్యోతిర్లింగాలను దర్శించుకునేందుకు శివస్వాములు శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వరర ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా గ్రామస్థులు శివస్వాములను ఘనంగా వీడ్కోలు పలికారు. మహాశివరాత్రి పర్వదినాన శ్రీశైలంలో కొలువున్న భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకుంటామని శివస్వాములు గురుస్వామి రాజుగౌడ్, జగన్నాతం, శ్రీనివాస్ ముదిరాజ్, రమేష్‌గౌడ్, నవీన్‌గౌడ్, సతీస్‌కుమార్ ముదిరాజ్, ఆగమయ్య, నరేందరర్‌లు పేర్కొన్నారు.



# శ్రీశైలంకు చేరుకున్న శివస్వాముల పాదయాత్ర

**మనూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన శివస్వాములు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలంలో కొలువున్న భ్రమరాంబ సేమతంగా కొలువున్న మల్లికార్జున స్వామి ఆలయానికి పాదయాత్ర ద్వార శివనామస్మరణ చేస్తూ ఆదివారం చేరుకున్నారు. మండల కేంద్రం నుంచి శ్రీశైలంకు 20వ పాదయాత్రగా మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండల పరిధిలోని బాదల్‌గావ్, దోసపల్లి, బోరంచ, నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన శివస్వాములు 20వ మారు పాదయాత్రగా బయలు దేరిన విషయం పాఠకులకు విధితమే. 9 రోజుల పాటు శివస్వాములు శివనామస్మరణ చేస్తూ శ్రీశైలంకు చేరుకున్నామని గురుస్వాములు వెంకటరామిరెడ్డి, డాక్టర్ అమృత్‌లు తెలిపారు.

# నేడు జహీరాబాద్‌కు సినీ నటి నవనీత్ కౌర రాక

**జహీరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు ఈ నెల 9న జహీరాబాద్ పట్టణానికి సినీ నటి, మహారాష్ట్ర అమరావతి బిజెపి మాజీ ఎంపి నవనీత్‌కౌర్ రానున్నట్లు బిజెపి జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రభారి డాక్టర్ పైడి ఎల్లారెడ్డి తెలిపారు. ఆదివారం బిజెపి ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డితో కలిసి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎల్లా రెడ్డి మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు అల్లీపూర్ పట్రోల్ పంపు నుంచి ఆర్యనగర్ శివాజీ విగ్రహం వరకు మోటల్ సైకిల్ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకుని సభను విజయవంతం చేయాలని సూచించారు.



బిజెపి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల ఇంచార్జి డాక్టర్ పైడి ఎల్లారెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి



రంజోల్ 6వ వార్డులో ప్రచారం చేస్తున్న టిమిరీస్ వైస్ చైర్మన్ ఎండి ఫహీం, సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్

## ఎన్నికల ప్రచారం చేసిన

# టిమిరీస్ వైస్ చైర్మన్ ఎండి ఫహీం

జహీరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని ఆదివారం పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారరంలో టిఎంఆర్ఈఐఎస్ వైస్ చైర్మన్, ప్రెసిడెంట్ ఎండి ఫహీం ఖురుషి, మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, రాష్ట్ర సెట్విన్ చైర్మన్ నందారం గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ నేత డాక్టర్ ఉజ్వల్‌రెడ్డిలు పాల్గొని ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ అభ్యర్థి జానాబాయి ఇంటి నుంచి జాతీయ రహదారి మీదుగా చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధి సహకరించాలని సూచించారు. ప్రచారంలో మాజీ ఉమ్మడి మెదక్ జిల్లా జడ్పీ చైర్మన్ సునీత హనుమంతరావు పాటిల్, ఝరాసంగం మండల కాంగ్రెష్ పార్టీ అధ్యక్షులు హన్మంత్‌రావుపాటిల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**గజ్వేల్/గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆదివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పట్టణంలోని ఎడ్యుకేషన్ హబ్‌లో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ మరియు రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్‌రూమ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల నియమావళి ప్రకారం 10వ తేదీన పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్, పోలీస్ సిబ్బందికి మధ్యాహ్న భోజనం అందించడంలో ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని తెలిపారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఏర్పాటుచేసే 71 పోలింగ్ కేంద్రాలలో ఫర్నీచర్, ట్యూబ్‌లైట్లు, ర్యాంపు మరుగుదొడ్లు, త్రాగునీరు సౌకర్యాలు ఉండాలని, 11వ తేదీన పోలింగ్ రోజు సిబ్బందికి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, మధ్యలో టీ అందించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లు ఎడ్యుకేషన్ హబ్‌లో రిసెప్షన్ సెంటర్‌కు తీసుకువచ్చి స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలని అన్నారు. హబ్‌లో స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ సెంటర్ మొదటి అంతస్తులో కావున ఏర్పాట్లు అత్యంత పకడ్బందీగా చేయాలని పోలింగ్ సిబ్బంది, ఏజెంట్లకు పరిమితంగా పాస్ అందజేసిన వారిని మాత్రమే లోనికి అనుమతించాలని, వేరువేరుగా కౌంటింగ్ సెంటర్‌లోకి వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, డిఆర్‌డివో జయదేవ్‌ఆర్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**మున్సిపాలిటీలో మద్యం దుకాణాల బంద్**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో జరగబోయే ఎన్నికల సందర్భంగా 9వ తేదీ సోమవారం సాయంత్రం నుండి 11వ తేదీ బుధవారం పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు, 13వ తేదీ ఓట్ల లెక్కింపు రోజు ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు డ్రైడేగా ప్రకటించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో గల మద్యం దుకాణాలు, ఏ4 రిటైల్ షాప్స్, 2బి బార్స్, కల్లు దుకాణాలు అన్ని మూసివేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హైమావతి ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# హస్తానికి ఓటు-అభివృద్ధికి మలుపు



## -ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి చంద్రశేఖర్

**జహీరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు హస్తం గుర్తుతో పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటుతో మద్దతు పలికి పట్టణంలో అభివృద్ధికి మలుపు తీసుకువాలని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 14వ వార్డు నుంచి పోటీ చేస్తున్న గౌని రాజ్‌కుమార్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచర సభలో చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు సూచించారు. అంతకు ముందు ఘడిలోని చర్చిలో మాజీ మంత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు మక్సూద్ ఆహ్మద్, నాయకులు ముజాహిద్ సేట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్‌ను నిలదీయండి..

**అవకాశవాదులను నమ్మకండి**

**క్ష హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్**

**హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త;**

వచ్చే మున్సిపల్ ఎన్నికలలో అవకాశవాదులను నమ్మి ప్రజలు మోసపోవద్దని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. ఆదివారం రోజున పట్టణంలోని 15వ వార్డుతో పాటు పలు వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గత మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక నాయకుడు తమ వద్దకు వచ్చి పార్టీలో చేరతామంటే వారికి మున్సిపల్ చైర్మెన్ పీఠాన్ని కట్టబెట్టామని, ఐదేళ్లు పధవిని అనుభవించిన వారు ప్రభుత్వం మారడంతో తిరిగి అదే పార్టీలోకి వెళ్లి తల్లి పాలు తగా రొమ్మును గుద్దినంత పనిచేశారన్నారు. మున్సిపల్ చైర్మెన్‌గా అవకాశం ఇస్తే కనీసం వార్డును అభివృద్ధి చేయలేకపోయారని విమర్శించారు. పార్టీ మారిన నాయకులు చైర్మెన్ పధవి అనుభవించి తిరిగి కౌన్సిలర్‌గా ఎన్నికల్లో పోటీ చేయడం వెనుక ఆంతర్యమేంటో అర్థం కావడం లేదని వాపోయారు. ఎన్నికలకు ఓట్లు అడిగేందుకు వచ్చే వారిని ప్రజలు ఆరు గ్యారంటీల అమలుతో పాటు ఇచ్చిన హామీలపై నిలదీయాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్



బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే హరీష్ రావు

# గుమ్మడిదల గడ్డపై హరీష్ రావు హోరెత్తిన పోరు

**- కాంగ్రెస్ మోసాలపై విరుచుకుపడి, బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని వివరించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**గుమ్మడిదల, ఫిబ్రవరి8, (ప్రభాతవార్త):** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో శనివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు నిర్వహించిన విస్తృత ఎన్నికల ప్రచారం ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని రగిల్చింది. అన్నారం వార్డు నుంచి మున్సిపల్ కేంద్రం గుమ్మడిదల వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ – రోడ్ షోలో వేలాది మంది పాల్గొని బీఆర్ఎస్ పక్షాన నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. ప్రజల అపూర్వ స్పందనతో గుమ్మడిదల వీధులు జనసంద్రంగా మారాయి.రోడ్ షో అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో హరీష్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టడమే లక్ష్యంగా అధికారంలోకి వచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఘాటుగా విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరుగ్యారంటీలు ఎక్కడ అమలయ్యాయో చెప్పాలని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల పట్ల బాధ్యతను మరిచి, పాలనను రాజకీయ ప్రతీకారాలకు పరిమితం చేసిన కాంగ్రెస్ నాయకత్వం ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందన్నారు..బీఆర్ఎస్ హయాంలో గుమ్మడిదల మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలో నిరంతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మౌలిక సదుపాయాల కల్పనలో గణనీయమైన మార్పులు తీసుకొచ్చామని హరీష్ రావు గుర్తు చేశారు. పల్లె నుంచి పట్టణం వరకు రోడ్లు,మాటలకే పరిమితం కాని – చేతలతో సాధించిన అభివృద్ధి తమ ప్రత్యేకత అని పేర్కొన్నారు.డంపింగ్ యార్డ్ అంశంపై తీవ్రంగా స్పందించిన హరీష్ రావు, నల్లవల్లి – సూరారం ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ నిర్మాణం ప్రజల జీవితాలను నాశనం చేసే కుట్రగా అభివర్ణించారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ భద్రతను లెక్కచేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ ప్రాంతాన్ని డంపింగ్ యార్డ్ బారిన పడకుండా కాపాడుకోవాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాల్సిందేనని ప్రజలను అప్రమత్తం చేశారు.గుమ్మడిదల ప్రజల ఆత్మగౌరవం, అభివృద్ధి ఆశయాలకు బీఆర్ఎస్ మాత్రమే నిజమైన ప్రతినిధి అని పేర్కొన్న హరీష్ రావు, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పాలనకు గట్టి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అన్నారం వార్డు నుంచి మున్సిపల్ కేంద్రం గుమ్మడిదల వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ – రోడ్ షోలో వేలాది మంది పాల్గొని బీఆర్ఎస్ పక్షాన నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. ప్రజల అపూర్వ స్పందనతో గుమ్మడిదల వీధులు జనసంద్రంగా మారాయి.రోడ్ షో అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో హరీష్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టడమే లక్ష్యంగా అధికారంలోకి వచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్ జెండాలతో, నినాదాలతో సభను ఉత్సాహంగా మలిచారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ రెడ్డి, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఎరుకలి సత్యనారాయణ, గుమ్మడిదల మున్సిపాలిటీ ఇంచార్జ్ పట్నం మణిక్యం , తొంట అంజయ్య, గుమ్మడిదల మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటున్న జగ్గారెడ్డి..

**కొండాపూర్, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :** కొండాపూర్ మండల పరిధిలోని మన్సన్ పల్లి గ్రామానికి చెందిన మొదుసు మహేందర్ గత 15 రోజుల నుండి హిమోఫాగోసైటిక్ లింఫోహిస్టియోసైటోసిస్ అనే వ్యాధి తో బాధపడుతున్నట్లు తెలుసుకొని ఆదివారం టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, తన వంతు సాయంగా వైద్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాడని గ్రామ సర్పంచ్ సి. రామచంద్ర రెడ్డి అన్నాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, తాను ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళల ఏ ఆపతి వచ్చిన నేను అండగా ఉంటానని ప్రజలకు భరోసా కల్పిస్తున్నాడు. ఒకవైపు నేను ఎమ్మెల్యేగా ఎప్పుడు పోటీ చేయను అంటూనే నియోజకవర్గం ప్రజలతో మమేకమై ఉంటూ ప్రజల కొరకు పాటుపడుతున్న నాయకుడు అన్నాడు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.రామచందర్, ఉపాధ్యక్షులు బి మల్లేశం, యువజన అధ్యక్షులు నరేందర్, ఉప సర్పంచ్ శివశంకర్, వార్డు సభ్యులు నరసమ్మ బుచ్చయ్య, రామ గౌడ్, నాయకులు రాములు, యాదయ్య, బందయ్య, రఫీ, పరమయ్య, సాయి కుమార్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ,బిజెపి పార్టీల మాయ మాటలు నమ్మకండి

**13వ వార్డు కౌన్సిలర్ గా అనసూయ అశోక్ గౌడ్ ను గెలిపించాలి**

**ఎమ్మెల్యే సునీత రెడ్డి**

**నర్సాపూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ,బిజెపి పార్టీల నాయకుల మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. ఆదివారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో బిఆర్ఎస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి అనసూయ అశోక్ గౌడు కు మద్దతుగా ఎమ్మెల్యే సునీత రెడ్డి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అనసూయ అశోక్ గౌడ్.కు కేటాయించిన బిఆర్ఎస్ గుర్తు కారు గుర్తుపై ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. అనసూయ అశోక్ గౌడ్ కు రాజకీయంగా ఎంతో అనుభవం ఉందని మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రజలకు ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు ,ఆమె భర్త అశోక్ గౌడ్ నర్సాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ గా పనిచేసి నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఆమె అన్నారు. అభివృద్ధిని చూసి ప్రజలు అనసూయ అశోక్ గౌడ్ ను ఆశీర్వదించాలని అన్నారు రాజకీయంగా అనుభవమున్న కౌన్సిలర్ అభ్యర్థి అనసూయ అశోక్ గౌడ్ ను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే 13వ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు ఓట్ల కోసం డబ్బులు ఇస్తే వారి దగ్గర తీసుకొని ఓటు మాత్రం బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని వేయాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బి ఆర్ ఎస్ నాయకులు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి

**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్..**

**నర్సాపూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తేనే నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని 8 వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి చౌటి జగదీష్ కు మద్దతుగా 8 వ వార్డులో ఇంటింట ప్రచారం నిర్వహించి, 8 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జగదీష్ కు కేటాయించిన చేతి గుర్తుపై ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు .కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకువచ్చి నర్సాపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ఐదు మున్సిపాలిటీలో విజయడంకా మోగిస్తాం

**కేసీఆర్ కి బహుమతిగా అందిస్తాం**

**ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి**

**పటాన్ చెరు , ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి బహుమతిగా అందిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని బచ్చుగూడెం, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ వార్డుల్లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరైన రోడ్ షోలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రుద్రారం, ఇస్నాపూర్ వార్డులలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్ది కాలంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలో ప్రతి వార్డును అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దామని అన్నారు. ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీకి అనూహ్య మద్దతు లభిస్తోందని, ఐదు మున్సిపాలిటీలలో భారీ విజయం నమోదు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నం పెట్టినోళ్లకు ఓటు వేస్తారా..

# సున్నం పెట్టినోళ్లకు వేస్తారా

**కాంగ్రెస్ ప్రభుత్వంలో బస్సు ఫ్రీ తప్ప, అన్ని హామీలు తుస్సు**

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**

పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీతో పాటు ఇస్నాపూర్ మున్సిపాలిటీ ప్రాంతాల్లో పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. అన్నం పెట్టినోళ్లకు ఓటు వేస్తారా లేకపోతే సున్నం పెట్టినోళ్లకు వేస్తారా ఆలోచించాలని ప్రజలను ప్రశ్నించారు. కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ కింద ఇంటింటికీ నల్లా కనెక్షన్లు అందించామని గుర్తు చేశారు. అలాగే ఇంద్రేశం నుంచి ఇస్నాపూర్ వరకు బచ్చుగూడెం మీదుగా కొత్త రోడ్డు వేసి ప్రజలకు సౌకర్యం కల్పించామని తెలిపారు. బచ్చుగూడెం వద్ద నక్కవాగు మీద వంతెన కూడా బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే నిర్మించామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విషయానికి వస్తే బస్సు ఫ్రీ తప్ప మిగతా అన్ని హామీలు తుస్సు అని, ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో పెళ్లి అయిన మహిళకు రావాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం కూడా బిడ్డ పుట్టిన తర్వాతే ఇస్తున్నారు అంటూ కాంగ్రెస్ పాలనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపాలిటీలతో పాటు పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో అన్ని వార్డుల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఇంచార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, ఇంద్రేశం మున్సిపాలిటీ ఇంచార్జ్ గోసుల శ్రీనివాస్ యాదవ్, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆధర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు మున్సిపాలిటీలో

# విజయడంకా మోగిస్తాం

**పటాన్ చెరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి బహుమతిగా అందిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని బచ్చుగూడెం, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ వార్డుల్లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరైన రోడ్ షోలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రుద్రారం, ఇస్నాపూర్ వార్డులలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్ది కాలంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలో ప్రతి వార్డును అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దామని అన్నారు.

